రావు ఆశయం. ఏ వస్తువునైనా అతిగా ఆపేక్షించటం దుః ఖాన్ని ఆహ్వానించటమేననే సిద్ధాంతం అతనికి బాగానచ్చింది. మనసుని అరికట్టటానికి అన్నివిధాలా ప్రయత్నించాడు. రాగ ద్వేషాలకి అతీతంగా ఉండటానికి నిశ్చయించుకున్నాడు అత నికి ప్రాణస్నేహితుడంటూ ఎవరూ లేరు. అతను యెవర్నీ ద్వేషించలేదు. ఆఫీసర్ చీవాట్లు పెడుతుంటే యెదురు చెప్పే వాడుకాదు. ఉద్రేకాన్ని జయించలేదా" అన్నట్టు మందస్మిత వదనంతో ఆయనవైపు జాలిగా చూసేవాడు. ఈ ప్రవర్తన అతని అభివృద్ధికి చాలా దోహదమిచ్చింది. బ్రహ్మానందరావు చాలా వినయ విధేయతలు కలవాడని, తెలివితేటలు కలవా డని ప్రతి అధికారీ సిఫారసు చేశాడు. అయితే తోటి ఉద్యో గుల్లో బ్రహ్మానందరావుకి పలుకుబడిలేదు. మానాభిమానాలు మనివాడనీ, ఉద్యోగం నిలబెట్టుకోటానికి ఆఫీసర్ అడుగులకి లేడుగులొత్తుతాడనీ, వాళ్ళు తీర్మానించుకున్నారు. అతని ప్రవర్తన అర్థంచేసుకోవటం యిష్టంలేకపోతే అతన్ని గర్విష్టి అనీ, పొగరుబోతు అనీ, మానాభిమానాలు లేనివాడనీ అన వచ్చు.

స్వర్ణమీద తనకి అనురాగం అధికమౌతుందని మొద ట్లోనే గ్రహించి జాగ్రత్త పడ్డాడు బ్రహ్మానందరావు. తన ఆశయం మనసులో ఉంచుకుని, ఏ వస్తువుమీదా ఎక్కువగా మమకారం ఉండటం మంచిదికాదని స్వర్ణకి చూచాయగా చెబుతూ వొచ్చాడు. స్వర్ణతో అతను, "నీవే నా సర్వస్వం నువ్వు లేకపోతే నేనుజీవించలేదు" ఇలాంటి మాటలు ఎప్పుడూ మాట్లాడలేదు. ఆమెతో మాట్లాడుతున్నంతసేపూ అతనికి

"కష్టపడి చదివావు, ప్యాసయ్యావు. నీ కర్తవ్యం నువ్వు నెరవేర్చినప్పుడు ఫలితానికి సంతోషించి మెచ్చుకుంటారని పొద్దుటనుంచీ ఎంతో ఆశపెట్టుకున్నాను."

బ్రహ్మానందరావు ఆమెపై జాలిగా చూసి అన్నాడు:

"స్వర్ణా, ఈ ప్రపంచంలో పుట్టి బతికేది ఒకరి మెప్పు సంపాదించుకోవటంకోసం కాదు. ప్రపంచంలో పుట్టింది మొదలు చచ్చిపోయేవరకూ ఎన్నో పనులు చేస్తాం, చేయటం మన కర్తవ్యం. ఫలితంతో మనకి సంబంధం లేదు. అలా కాక ఫలితంకోసం మనం ఆశిస్తే జీవితంలో దుఃఖాలు తప్పవు. భూమిమీద పుట్టాం. ఎవరెవరం ఎక్కడినుంచి వొచ్చామో అలాగే నిష్క్రమిస్తాం. అలాగే మనం జీవించటం ముఖ్యం. లేకపోతే జీవితం దుఃఖభాజనమైపోతుంది. మమకారాలకి అంత చనువివ్వటం మంచిదికాదు" పాలిపోయిన ముఖంతో స్వర్ణ శూన్యంలోకి చూసింది. తర్వాత తడిలేని కళ్ళతో బ్రహ్మానందరావువైపు చూసి కళ్లు తడిచేసుకుంది.

రోజులలాగే గడిచిపోతున్నాయి. బ్రహ్మానందరావులో మార్పేమీ లేదు. స్వర్ణ హృదయవేదనతో రోజురోజుకీ క్షీణించిపోతోంది. ఆమెకి జీవించటం ఎందుకో అర్థం కావటంలేదు. ఓ రోజు మధ్యాహ్నం భోజనంచేసి తీరిగ్గా పడుకుని కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న స్వర్ణవైపు చిరాకుగా చూశాడు బ్రహ్మానందరావు. వెంటనే వులిక్కిపడ్డాడు. స్వర్ణ జ్వరపడ్డ దానిలా చిక్కి సగమైంది. ఆమె కళ్లు గుంటలుపడి ఉన్నాయి.

